చొప్పదండి: మంగళ పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి: కొలిమికుంటలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊరూరా ఉత్సాహంగా

- చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

చొప్పదండి: కొలిమికుంటలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ముడుపు కడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 22: చొప్పదండి మండలం మంగళపల్లి, కొలిమికుంట, కాట్నపల్లి, రామడుగు మండలం వెలిచాల, దేశరాజ్‌పల్లి గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కొలిమికుంటలోని మల్లన్నగుట్ట మల్లికార్జున దేవస్థానం వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ భారీ మెజార్టీతో గెలవాలని బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, సత్తు నర్సయ్య, చొక్కాల కనకయ్య, మల్యాల మహేందర్, సత్తు తిరుపతి ముడుపు కట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, ఎంపీటీసీ వంచ మహేందర్, మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఏనుగు స్వామిరెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్, వేణు, ఒన్నారం రాము, పెద్దెల్లి ప్రభాకర్, అంజయ్య, బడుగు నరేశ్, గంగయ్య, పెగడ శ్రీనివాస్, ఎల్కపల్లి లచ్చయ్య, దొబ్బల మధు, గాండ్ల తిరుపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధర మండలంలో..

గంగాధర, నవంబర్ 22: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ శ్రీరాం మధుకర్, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు వేముల లావణ్య-అంజి, వడ్లూరి అనిత-ఆది మల్లు, ఆకుల శంకరయ్య, ముక్కెర మల్లేశం, తోట వేదాంతి-మహిపాల్, వేముల దామోదర్, జోగు లక్ష్మీ రాజం, బొల్లాడి మంజుల-శ్రీనివాస్‌రెడ్డి. చిలుముల మంజుల-రమేశ్, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, ముద్దం జమున-నగేశ్, తడిగొప్పుల రజిత-రమేశ్, వంగల వసంత-మల్లికార్జున్, నాయకులు రామిడి సురేందర్, వేముల శ్రీధర్, రేగుల తిరుపతి, తూం తిరుపతి, గంగాధర శ్రీకాంత్, గంగాధర వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: దేశరాజ్‌పల్లిలో..

గంగాధర: వెంకటాయపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

గంగాధర: కాసారంలో ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ దామోదర్

గంగాధర: మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ శంకరయ్య

గంగాధర: ర్యాలపల్లిలోఓటు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ రాజిరెడ్డి

ఓటు హక్కు వినియోగించుకోవాలి

చొప్పదండి, నవంబర్ 22: అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలో బుధవారం ఉదయం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు మాట్లాడారు. ప్రజల్లో నమ్మకం కలిగించడానికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సూచించారు. ఏసీపీ కరుణాకర్ రావు, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ విత్తిన్ సింగ్‌ను సింగిల్‌విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, ఆర్బీఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ రెడ్డి శాలువాలతో సన్మానించారు. సీఐ రవీందర్, రాజ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు ఉపేంద్రా చారి, తిరుపతి, అభిలాష్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు

పుస్తక ఆవిష్కరణ

తెలంగాణచౌక్, నవంబర్ 22: నగరంలోని ప్రెస్ భవన్‌లో బుధవారం ప్రముఖ విద్యావేత్త బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన రౌద్రం పుస్తకాన్ని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ తాటిపల్లి ఈశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరస్వామి, సుదర్శన్, నతానియేల్, మల్లయ్య, రాజు, కవులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

కరీంనగర్ రూరల్, నవంబర్ 22: నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల నాలుగో తరగతి విద్యార్థులను బుధవారం మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు. భూమి సాగు చేసే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయాలి

గంగాధర, నవంబర్ 22: ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ పుల్లా అభిలాష్ ప్రజలకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఓటు హక్కు వినియోగం, ఎన్నికల నిబంధనలపై గంగాధర పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలోని 64 ఎన్నికల పోలింగ్ స్టేషన్లు, 40 లొకేషన్స్ వద్ద కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఓటు వెయ్యాలని బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసిన వెంటనే గంగాధర పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గర్శకుర్తిలో పోలీసుల కవాతు

కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

గంగాధర, నవంబర్ 22: మండలంలోని గర్శకుర్తి గ్రామంలో బుధవారం పోలీసు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల గుండా బలగాలు కవాతు నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పించాయి. సీఐ రవీందర్ మాట్లాడుతూ, పౌరులు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బలగాలు చర్యలు తీసుకుంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పుల్ల అభిలాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, నవంబర్ 22: నగరంలోని 11కేవీ సంతోష్‌నగర్ ఫీడర్‌లో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు న్యూ లేబర్ అడ్డ, సెయింట్ జాన్స్ స్కూల్ ఏరియా, శివ థియేటర్ ప్రాంతం, భాగ్యనగర్, జ్యోతినగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 22: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ అడ్మిషన్లు ఈనెల 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వరూప ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిషులో 9, ఎంఏ తెలుగులో 15, ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 15, ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో 14, ఎమ్మెస్సీ జువాలజీలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 24వ తేదీలోగా అప్లయ్ చేసుకోవాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ తీసుకున్న వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని తెలిపారు. వివరాలకు పీజీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌ను సంప్రదించాలని, డిగ్రీలో 50 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారు అర్హులని పేర్కొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

కమాన్‌చౌరస్తా, నవంబరు 22: కట్టరాంపూర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న తృతీయ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం సీతారామచంద్రస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. సుదర్శన హోమం, వేదపారాయణం శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులు కల్యాణంతో పాటు హోమం, పారాయణంలో పాల్గొని పులకించిపోయారు. కార్యక్రమాల్లో ఈవో నాగారపు శ్రీనివాస్, అర్చకులు రవిశర్మ, సుగుణాకర్, భక్తులు పాల్గొన్నారు. కాగా, గురువారం ఉదయం 10.30 గంటల నుంచి ఉత్సవ మూర్తులకు స్నపనం, అలంకారం జరుపనున్నట్లు ఈవో నాగారపు శ్రీనివాస్ తెలిపారు.